# ఆదిలాబాద్-మంచిర్యాల



# సూర్య

www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



గురువారం 23
మే 2024 , పేజీలు 05


### దళిత బాలికల పాఠశాలల స్థాపన ద్వారా

## భాగ్యరెడ్డి వర్మ బాలిక విద్యకు చేసిన కృషి చిరస్మరణీయం

### - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,మే 22, సూర్య మేజర్ న్యూస్ :**

దళిత వైతాళికుడు, సంఘసంస్కర్త అయిన భాగ్యరెడ్డి వర్మ దళిత బాలికల పాఠశాలలను స్థాపించి బాలిక విద్యకు చేసిన కృషి అభినందనీయమని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో కల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు బుధవారం జిల్లాలోని నస్పూర్‌లో కల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు బుధవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్,షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు పోటు రవీందర్ రెడ్డితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో అసమాన తలను తొలగించి దళిత బాలికలకు విద్యను అందించేందుకు 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి బాలికల అభివృద్ధి కోసం విశేష కృషి చేశారని అన్నారు.వివిధ సంఘాలు, మండలిలను స్థాపించి సంఘసంస్కరణ కోసం ఎంతో కృషి చేశారని,ప్రజలకు సమానత్వం,సౌభ్రాతృత్వం, స్వేచ్ఛ అందించేందుకు ధనవంతు పాత్ర పోషించారని అన్నారు. నిరక్షరాస్యత వల్ల ప్రజలు ఎంతో వెనకబడి ఉన్నారని వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్ది దేశాభివృద్ధికి పాటుపడాలని ఆదర్శంగా నిలిచారని అన్నారు. భాగ్యరెడ్డి వర్మ జయంతిని అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని, మహనీయులు ఆచరించిన మార్గాలను అనుసరించడం ద్వారా దేశాభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.అనిత,లీడ్ డిస్టిక్ మేనేజర్ తిరుపతి,కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, ఎన్నికల తహసిల్దార్ శ్రీనివాస్, సి సెక్షన్ పర్యవేక్షకులు సంతోష్, కలెక్టరేట్ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.






### పెండింగ్‌లో ఉన్న ధరణి,ప్రజావాణి

## దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### జిల్లా పాలనాధికారి రాజర్షి షా

**అదిలాబాద్ మే 22 సూర్య మేజర్ న్యూస్**

పెండింగ్‌లో ఉన్న ధరణి, ప్రజావాణి దరఖాస్తులను వారం లోగా పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తహసిల్దార్ లను ఆదేశించారు.బుదవారం జిల్లా పాలనాధికారి కలెక్టరేట్ సమావేశం మందిరం లో రెవిన్యూ అధికారులతో ధరణి, ప్రజావాణి లో ఉన్న పెండింగ్ దరఖాస్తుల పై సమావేశం నిర్వహించి మాట్లాడారు. ధరణి పోర్టల్ పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వారం లోగా పెండింగ్ ఉన్న సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి ఆన్లైన్ లోనే కాకుండా ఫైల్స్ రూపంలో కూడా నిర్వహించాలని తహసీల్దార్లను ఆదేశించారు. రిపోర్టులను పరిశీలించి సంబంధిత నివేదికలతో పూర్తిస్థాయిలో కలెక్టరేట్ కు సమర్పించాలని అన్నారు. ప్రత్యేక చర్యలు చేపట్టి పూర్తి చేయాలని అన్నారు.ఈ క్రమంలో మండలాల వారీగా తహసిల్దార్ లను వారి లాగిన్ లో ఉన్న పెండింగ్ దరఖాస్తుల పై సమీక్షించి త్వరగా పూర్తి చేయాలని,జూన్ రెండవ వారంలో ప్రజావాణి ప్రారంభం అవుతుందని ఆ లోపు ఇప్పటి వరకు ఉన్న అన్ని రకాల పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ శ్యామల దేవి, ఆర్డీవో వినోద్, జివాకర్ రెడ్డి, తహసీల్దార్లు, సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థులు ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువుకునేలా చూడాలి

### ...జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

**కాగజ్ నగర్, మే, 22, సూర్య మేజర్ న్యూస్:**

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి ప్రైవేటు పాఠశాలలకంటే మెరుగ్గా తీర్చిదిద్దాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. బుధవారం కాగజ్ నగర్ మండలం పర్ దాన్ గూడలో అమ్మ ఆదర్శ పాఠశాల క్రింద ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన పనుల పురోగతిని అదనపు కలెక్టర్ దీపక్ తివారీతో కలిసి కలెక్టర్ ఐటీడీఏ. ప్రాజెక్టు అధికారి కుష్బూ గుప్తా తో కలిసి పరిశీలించారు. విద్యార్థులకు వేసవి సెలవులు ముగిసేలోగా పాఠశాలల్లో చేపడుతున్న మరమ్మతుల పనులు పక్కా ప్రణాళికతో పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాలల్లో తాగునీటి వసతి, విద్యుత్ సరఫరా, టాయిలెట్లు, శానిటేషన్ పనులు, ఫ్యాన్స్, మరమ్మతుల పనులను వేగవంతం చేయాలన్నారు. పాఠశాల ఆవరణలో ఎలాంటి చెత్త పేరుకుపోకుండా చూడాలన్నారు. విద్యార్థులు ఆహ్లాదకరమైన వాతావరణంలో చదవుకునేలా మొక్కలు నాటాలని సూచించారు. విద్యార్థులు ప్రభుత్వ బడికి వచ్చేలా తల్లిదండ్రుల్లో, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.అనంతరం కాగజ్ నగర్ మున్సిపాలిటీ సంగం బస్తీలోని ప్రభుత్వ పాఠశాలను పరిశీలించారు. అక్కడ జరుగుతున్న పనుల ఏర్పాట్లపై ఆరా తీశారు. నిర్ణీత సమయంలోగా మరమ్మతులు పూర్తిచేయాలని తెలిపారు. శిథిలావస్థలో వున్న వంట గదికి మరమ్మతులు చేయాలని తెలిపారు. తాగునీటి సౌకర్యం, విద్యుత్ సదుపాయం, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు సత్వరమే ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి, మండలాభివృద్ధి అధికారి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## జీవవైవిద్య పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి

### - డిప్యూటీ రేంజ్ అధికారి యోగేష్



2 లో

సూర్య



# ఈ.వి.ఎం.ల భద్రత దిశగా స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లు

### జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్






**మంచిర్యాల,మే 22, సూర్య మేజర్ న్యూస్ :**
లోక్‌సభ ఎన్నికలు-2024 లో భాగంగా 002-పెద్దపల్లి (ఎస్. సి.) పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో 002- చెన్నూర్ (ఎస్. సి.), 003-బెల్లంపల్లి (ఎస్. సి.), 004-మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్లలో ఈ నెల 13న ఎన్నికలు జరిగిన నేపథ్యంలో జూన్ 4వ తేదీన కౌంటింగ్ కార్యక్రమం ఉంటుందని, ఈ క్రమంలో స్ట్రాంగ్ రూమ్‌లలో ఈ.వి.ఎం. రక్షణ కొరకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల లోని ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రంలో గల స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రతా ఏర్పాట్లు, కంట్రోల్ రూమ్‌లను జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి పురుషోత్తం నాయక్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికలలో భాగంగా పోలింగ్ ప్రక్రియ ముగిసిందని, జూన్ 4వ తేదీన కౌంటింగ్ కార్యక్రమం ఉంటుందని, 6వ తేదీ వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని తెలిపారు. కౌంటింగ్ కార్యక్రమం కొరకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, కంట్రోల్ రూమ్, మీడియా సెంటర్‌లను ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విలేఖరిపై దాడి చేసిన దుండగులను శిక్షించాలని వినతి



**బెజ్జూర్,మే 22,సూర్య మేజర్ న్యూస్**
కాగజ్ నగర్ పట్టణంలో ఆదాబ్ హైదరాబాద్ పత్రిక విలేకరి అంగల తిరుపతిపై దాడి చేసిన దుండగులను వెంటనే శిక్షించాలని కోరుతూ బెజ్జూర్ మండల ప్రెస్ క్లబ్ అధ్వర్యంలో బెజ్జూర్ పోలీస్ స్టేషన్లో వినతి పత్రం అందజేశారు. అలాగే తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ అచ్యుత్ రావుకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వార్తా సేకరణ కోసం వెళ్లిన



విలేకరిపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పత్రిక విలేకరులు శ్రీరామ మోహన్ చారి,శ్రీకాంత్, మహేందర్, మహేష్,నాగేష్, కనుకుట్ల శ్రీనివాస్, దుర్గం దేవాజి, జొర్రీగల శ్రీనివాస్,సామల తిరుపతి,బెనికి దామోదర్, రామగిరి శ్రీనివాస్, వుమ్మరి లింగయ్య, నరేందర్, రవికుమార్ పాల్గొన్నారు.

## జీవవైవిధ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి

### - డిప్యూటీ రేంజ్ అధికారి యోగేష్,



**ఆసిఫాబాద్ ప్రతినిధి ,22 మే సూర్య మేజర్ న్యూస్**
జీవవైవిధ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆసిఫాబాద్ డిప్యూటీ రేంజ్ అధికారి యోగేష్ ఇన్చార్జ్ రేంజ్ అధికారి శ్రీధరచారి అన్నారు. జీవవైవిధ్య దినోత్సవంలో భాగంగా అటవీశాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయం నుండి నిర్వహించిన బైక్ ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ కొమరం భీం అంబేద్కర్ చౌక్ నుండి తిరిగి జిల్లా కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ జీవవైవిధ్య రక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడంతోపాటు, అటవీ సంరక్షణలో తమతో కలిసి రావాలన్నారు. జంతువుల సంరక్షణ ఉన్నప్పుడే పర్యావరణ సమతుల్యం సాధ్యమవుతుందన్నారు. ప్రస్తుత సంవత్సరం 48 నుండి 50 డిగ్రీల వరకు వేసవి తాపం చేరిందంటే దానికి పర్యావరణ సమతుల్యం లేకపోవడమే కారణమన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారులు సరోజ రాణి, సెక్షన్ అధికారులు సత్యనారాయణ, లక్ష్మణ్, సతీష్, కొమ్మాల్, బీట్ అధికారులు రాజేష్, రజిత, విద్య, ఉమారాణి, స్వప్న, కిషోర్, శ్రీనివాస్, పాల్గొన్నారు.

## శుక్రవారం రోజున, పాలిసెట్ పరీక్ష

### - నిమిషం ఆలస్యమైన అనుమతించరు

**అదిలాబాద్ మే 23 సూర్య మేజర్ న్యూస్**
ఆదిలాబాద్ పట్టణంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశాల కోసం పట్టణంలో నిర్వహించే పాలీసెట్ -2024 ప్రవేశ పరీక్షా తేది : 24-05-2024 (శుక్రవారం) నిర్వహిస్తున్నట్లు జిల్లా సమన్వయ కర్త పి.భరద్వాజ బుధవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధించి మొత్తం 03 పరీక్షా కేంద్రాలను ఏర్పాట్లు చేశారు.మొత్తం 1059 మంది విద్యార్థులు హాజరు కానున్నారు పరీక్ష సమయం ఉదయం11 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు పరీక్షా కొనసాగుతుందని సూచించారు. పరీక్షకు ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు మాత్రమే అనుమతిస్తారు. ఒక నిమిషం ఆలస్య మైతే అనుమతించరన్నారు.జిల్లా కేంద్రంలోని ఈ క్రింద తెలిపిన పరీక్షా కేంద్రాలలో ప్రవేశ పరీక్ష నిర్వహించబడును.నలంద డిగ్రీ కాలేజ్, మావల, ఆదిలాబాద్ సెంటర్ కోడ్.2002 లో హాల్ టికెట్ నంబర్ 2002001 నుంచి 2002411 వరకు 411 విద్యార్థులు అదేవిధంగా విద్యార్థి డిగ్రీ కాలేజీ, రవీంద్ర నగర్ ఆదిలాబాద్ సెంటర్ కోడ్.2003లో హాల్‌టికెట్ నంబర్,2003001 నుంచి 2003360 వరకు 360 మంది విద్యార్థులు, స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఆర్ట్స్, కామర్స్, హెడ్ పోస్ట్ ఆఫీస్ ఎదురు ఆదిలాబాద్, సెంటర్ కోడ్.2004,హాల్ టికెట్ నం. 2004001,నుంచి 2004288, వరకు 288 మంది విద్యార్థులు, మొత్తం 1059 హాజరు అవుతున్నట్లు పేర్కొన్నారు.పరీక్షకు హాజరు అయ్యే విద్యార్థులు కావల్సిన పెన్సిల్ ఏరేజర్, బాల్ పాయింట్ పెన్, వాటర్ బాటిల్ తప్పకుండా వెంట తెచ్చుకోవలెను.హాల్ టికెట్ పై ఫోటో లేని అభ్యర్థులు రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటో లతో పాటు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ తెచ్చుకోవాలన్నారు. పరీక్షా కేంద్రంలో కి ఎటువంటి ఎలక్ట్రానిక్ ఉపకరణాలు అనుమతించ బడవని తెలిపారు.

### మొదటి వర్షపు జల్లులు

## రైతన్న కళ్ళల్లో ఆనంద హరివిల్లులు



**తలమడుగు,,22 మే ,సూర్య మేజర్ న్యూస్**
దాదాపు 50 డిగ్రీల వరకు పెరుగుతూ పోతున్న ఎండలకి ఇంట్లో నుంచి బయటకు వెళ్తేనే మళ్ళీ ఎక్కడ వడదెబ్బ తాకుతుందో అని భయపడుతున్న తలమడుగు మండల ప్రజలు వాళ్ల పనులు సైతం పక్కనపెట్టి ఇంట్లోనే కూర్చుని పొలం పనులకు వెళ్దామన్న అనారోగ్య బారిన పడి ఎక్కడ వడదెబ్బ కారణంగా కుటుంబాలకు దూరమయ్యే రోజులు ప్రతిరోజు ఎక్కడ పని అక్కడే ఉందని బాధపడుతూ ఉన్న రైతన్నలకు అటు ప్రజలకు ఎప్పుడు చల్లబడుతుందా ఎప్పుడు వర్షం పడుతుందా అని ఆకాశం వైపు ఎదురు చూస్తున్న రైతులకు ఇటు ప్రజలకు బుధవారం రోజు మధ్యాహ్నం కురిసిన చిరుజల్లులంటి వర్షానికి ఒక్కసారిగా రైతన్న కళ్ళల్లో ప్రజల మనసుల్లో మొదటి చిరుజల్లుల తో సంతోషాన్ని నింపేసాయి. ఇక రైతులంతా పొలంలో పనులు ప్రారంభించుకోవచ్చని ఈ వర్షానికి హర్షధ్వనాలు మోగించేశారు. వర్షానికి చిన్నారులు అనందలతో నృత్యాలు చేస్తూ మొదటి జల్లతో పిల్ల చిందులతో గ్రామాలన్నీ వర్షపు పండుగను జరుపుకున్నారు.వరుణ దేవుడు ఇలాగే పడుతూ వ్యవసాయ పొలాల్లో మంచి పంటను వచ్చేలా కరునిచాలని మండల రైతన్నలు మొక్కుకుంటున్నారు.



## బిజెపి ఆధ్వర్యంలో నిరసన, వినతి పత్రం అందజేత

**కాసిపేట,మే22,సూర్య మేజర్ న్యూస్**
దొడ్డు వడ్లకు కూడా బోనస్ కేటాయించాలని కాసిపేట మండల బీజేపీ అధ్యక్షుడు సూరం సంపత్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దొడ్డు వడ్లుకు బోనస్ ఇస్తానని ఇప్పుడు మాట మార్చి కేవలం సన్న వడ్లకే బోనస్ ఇస్తాననడం సరికాదని,దొడ్డు వడ్లకు కూడా బోనస్ ఇవ్వాలని,రైతు భరోసా కింద 15 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నింటినీ త్వరగా నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అనంతరం అర్ఐ సులోచనకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు నగరారపు ప్రసన్న,రెడ్డి బాలరాజు, ఉపాధ్యక్షులు బాకి కిరణ్,పెద్దపల్లి శంకర్, నాయకులు శ్రీనివాస్,బాలు,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# నకిలీ విత్తనాలు అరికట్టేందుకు కృషి చేయాలి. జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ ,మే 22, సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో రైతులకు నకిలీ విత్తనాలు అరికట్టేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా,అన్నారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వ్యవసాయ, పోలీస్ శాఖ అధికారులతో వానాకాలం సాగు చేసేందుకు రైతులు సన్నద్ధమవుతున్న సమయంలో నకిలీ విత్తనాలను విక్రయించేందుకు కొందరు ప్రయత్నాలు చేయడం జరుగుతుందని ,వారిని అరికట్టడంలో భాగంగా వ్యవసాయశాఖ, టాస్క్ ఫోర్స్, ఇతర ప్రభుత్వ శాఖల సిబ్బందితో టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని. ఈ బృందాలు రైతులను మోసం చేసే,నకిలీ విత్తనాలను సరఫరా చేసే వారిని గుర్తించి సమాచారం సేకరించి వారిపై కఠినంగా చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా పాలనాధికారి రాజర్షి షా , జిల్లా ఎస్పీ గౌస్ ఆలం తెలిపారు. పోలీస్, వ్యవసాయ శాఖల సమన్వయం తో మండల, డివిజన్ స్థాయి తో పాటు జిల్లాలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.స్టాక్ రిజిష్టర్, బిల్ బుక్, నిర్వహణ వంటి చిన్న చిన్న లోపాల విషయం లోనూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ టాస్క్ ఫోర్స్ కమిటీ లో జిల్లా పరిదిలో డీఎస్పీ, ఏ డి ఏ,ఆర్డీవో లు ఉంటారని, మండల, డివిజన్ స్థాయి లో ఎంఆర్వో, ఏ వో,సిఐ లు ఉంటారని అన్నారు.జిల్లా ఎస్పీ గౌస్ ఆలం మాట్లాడుతూ జిల్లా పరిధిలో విత్తన, ఎరువుల దుకాణాలను, గోడౌన్లను ఆకస్మికంగా తనిఖీలు, అనుమానం వచ్చిన విత్తనాల శాంపిల్స్ వెంటనే పరీక్షలకు పంపించడం, రవాణా వాహనాలను కూడా ఆకస్మిక తనిఖీలు చేయడం జరుగుతుందని,లైసెన్స్ లు లేకుండా వ్యాపారం చేసే వారిపై, నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందని, రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా చర్యలు ప్రభుత్వ అనుమతి పొందిన సంస్థల నుంచి విత్తనాలను వినియోగించేలా అవగాహన కల్పించాలని,నకిలీ విత్తనాలు ఇతర రాష్ట్రాల నుంచి రాకుండా సరిహద్దు ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని ,సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అక్రమ రవాణా జరిగే ప్రాంతాలు, మార్గాలను గుర్తించి ఆకస్మిక తనిఖీలు చేయడం.తోపాటు నకిలీ,కల్తీ విత్తనాల అక్రమ రవాణాను, సరఫరా నిరోధించేందుకు నిఘా వ్యవస్థను పటిష్టం చేయడం జరిగిందిని నకిలీ విత్తన అక్రమార్కులపై పీడియాక్ట్ అమలు చేయడానికి వెనుకడుగు వేయమని హెచ్చరించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామల దేవి, వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య, డీఎస్పీ జీవన్ రెడ్డి, తహసీల్దార్లు, పోలీస్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# మంచికి మారుపేరు ఎమ్మెల్యే గడ్డం వినోద్

## - రాజకీయ లబ్ధికోసం వారి జోలికివస్తే తాటతీస్తాం



**బెల్లంపల్లి, మే 22, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు ఆధ్వర్యంలో పత్రికల విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన నమస్తే తెలంగాణ పత్రికలో లోకల్ లో ఉండరు హైదరాబాదులో దొరకడు అనే ఆర్టికల్ రావడం జరిగింది. దీనిని కాంగ్రెస్ పార్టీ నుండి ఖండిస్తున్నాం ఎమ్మెల్యే శాసనసభ్యులు గడ్డం వినోద్ పై బురదజల్లే ప్రయత్నం మానుకోవాలని గడ్డం వినోద్ బెల్లంపల్లి అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి మరియు వివిధ శాఖల మంత్రులను కలుస్తూ బెల్లంపల్లి అభివృద్ధికి నిధులు తీసుకురావడానికి ప్రయత్నం చేస్తుంటే కొంతమంది పని కట్టుకొని ఎమ్మెల్యే పైన విమర్శించే విధంగా మాట్లాడడం పత్రికల్లో రాయించడం సరైనది కాదు ఎమ్మెల్యే పైన దురుసుగా మాట్లాడిన అసభ్యకరంగా రాసిన ఇక మేము ఊకోబోమని తెలిపారు. మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పీసీసీ ప్రచార కమిటీ కన్వీనర్ నాతర స్వామి మాట్లాడుతూ గడ్డం వినోద్ ఓటు వేయలేదని అనడం సరైనది కాదు ఎందుకంటే పెద్ద పెల్లి పార్లమెంటు ఎన్నికల్లో బెల్లంపల్లి నియోజకవర్గంలో ఎక్కువ శాతం ఓటింగ్ వచ్చిందని దానికి పూర్తి కారణం గడ్డం వినోద్ కష్టం కృషి ఉందని గడ్డం వినోద్ పైన నమస్తే తెలంగాణ పత్రికలో విమర్శించే విధంగా రాయడం సమంజసం కాదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమరి సూరిబాబు, నాతరి స్వామి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి గేల్లి జయరాం, మత్తమారి సత్తిబాబు బాకం మల్లేష్, ధరణి సత్యనారాయణ, కౌన్సిలర్ గుజ్జ రవి, ఠాకూర్ కన్నయ్య సింగ్, అమానుల్లా ఖాన్, మత్తమారి జగన్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కాసర్ల యాదగిరి, గౌస్ బాయ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల వద్ద నుండి ఆఖరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

## - జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్

**మంచిర్యాల,మే 22, సూర్య మేజర్ న్యూస్ :**



జిల్లాలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనల మేరకు రైతుల వద్ద నుండి ఆఖరి గింజ వరకు కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావాత్ మోతిలాల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 286 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, ఇప్పటి వరకు జిల్లాలో 15 వేల 839 మంది రైతుల వద్ద నుండి 1 లక్ష 5 వేల 26 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పూర్తి చేసి 122 కోట్ల 3 లక్షల రూపాయలు సంబంధిత రైతు ఖాతాలలో జమ చేయడం జరిగిందని తెలిపారు. కొనుగోలు సమయంలో రైతుల సంబంధిత వివరాలు, విక్రయించిన ధాన్యం వివరాలను ట్యాబ్‌లో నమోదు చేస్తున్నామని, కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతుల సౌకర్యార్థం త్రాగునీరు, నీడ ఇతరత్రా మౌళిక సదుపాయాలు కల్పించడం జరిగిందని, రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ధాన్యం తరలించేందుకు అవసరమైన గన్నీ సంచులు, వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా ధాన్యం తడవకుండా టార్పాలిన్లను అందుబాటులో ఉంచామని తెలిపారు. రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన వరిధాన్యంను ట్యాగింగ్ చేయబడిన రైస్‌మిల్లులకు కేటాయించిన మేరకు తరలించడం జరుగుతుందని తెలిపారు.

# అన్ని రకాల వడ్లకు క్వింటాకు 500 బోనస్ ఇవ్వాలి

## - తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మంచిర్యాల జిల్లా కార్యదర్శి కొండు బానేష్

**బెల్లంపల్లి, మే 22, సూర్య మేజర్ న్యూస్:**



తెలంగాణ రాష్ట్రంలో 60శాతం దొడ్డు వడ్లను పండిస్తున్న రైతాంగాన్ని దృష్టిలో కి తీసుకొని క్వింటాకు 500బోనస్ ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి, వాన కాలం సీజన్లో సన్న వడ్లను 500రూపాయలు బోనస్ ప్రకటించటం, రాష్ట్ర అవసరాలను దృష్టిలో పెట్టుకొని సన్న రకాల వడ్లను సేకరించాలని తీసుకున్న నిర్ణయము హర్ష నీయం 25రకాల సన్న వడ్లను పండించ టానికి రైతాంగం కృషిని కొనసాగిస్తున్నారు. హెచ్ ఎం టి – జె ఎస్ ఆర్ మహేంద్ర బి పి టి రకాలు కూడా ఎకరానికి 25,28,30, క్వింటాలు దిగుబడి వస్తుంది, సన్న రకాల వడ్లకు రాష్ట్రంలో, ఇతర రాష్ట్రాలలో మార్కెట్ కు మంచి అవకాశాలు ఉన్నాయి. అందుకే పంట రాగానే పచ్చి వడ్లనే మిలర్స్ ఎం ఎస్పీ కంటే ఎక్కువగా ధర పెట్టికొనుగోలు చేసుకుంటున్నారు. ఇతర రాష్ట్రాలలో మార్కెట్ చేసుకుంటున్నారు, దొడ్డు రకం వడ్లను సాగుచేస్తున్న రైతాంగం సాగు ఖర్చు తక్కువగా ఉంటుంది అని వాతావరణం ఎట్లా ఉన్నా పండించు కునే అవకాశాలు ఎక్కువగా వస్తుంది అన్న ఆలోచనతో సాగు చేయడం జరుగుతుంది. ఈ పంటను ప్రభుత్వం ప్రతి గింజను కొనుగోలు చేస్తామని చెప్పారు, తడిచిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తామని చెప్పటం హర్ష నీయం దొడ్డు రకాల సాగుపై తెలంగాణలో అన్ని జిల్లాలలో క్షేత్ర స్థాయి పరిశీలన చేసి వారిని చైతన్యవంతం చేయటం ద్వారా ఏ ఏ ప్రాంతాలలో సన్న రకాలు సాగు చేయాలి దీనిపై పూర్తి అవగాహన కల్పించడానికి ప్రభుత్వంచర్యలు తీసుకోవాలి. 60శాతం ప్రస్తుతం దొడ్డు రకాలు సాగు చేయటం జరిగింది, క్రమక్రమంగా లాభసాటిగా ఉన్న సన్న రకాలను పండించటానికి ప్రభుత్వం రైతాంగంలో అవగాహన కల్పించడానికి నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలి. ప్రస్తుతం దొడ్డు రకం వడ్లకు 500బోనస్ ఇవ్వటానికి రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏ ఐ కే ఎస్), మంచిర్యాల జిల్లా కార్యదర్శికొండు బానేష్ కోరారు.

# దేశ ఆర్థిక పరిపుష్టి బీజేపీతోనే సాధ్యం

## - బీజేపీ ఎంపీ అభ్యర్థి గెడం నగేష్

**ఆసిఫాబాద్ ప్రతినిధి 22 మే సూర్య మేజర్ న్యూస్**

దేశ ఆర్థిక పరిపుష్టి సాధించడు ప్రధాని నరేంద్ర మోడితోనే సాధ్యం అవుతుందని ఆ పార్టీ ఎంపీ అభ్యర్థి గోడెం నగేష్ అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని బీజేపీ నాయకుడు అరిగెల నాగేశ్వరావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదిలాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ ప్రజల ఆశీర్వాదంతో భారీ మెజార్టీతో గెలుపొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గెలుపుకు కారణం ఈ ఎన్నికల్లో పెరిగి ఓటింగ్ శాతం అని తెలిపారు స్వచ్ఛందంగా ఓటర్లు ముందుకు వచ్చి ఓట్లు వేశారన్నా కాంగ్రెస్ పార్టీ ఓటర్లను ప్రలోభాలకు గురిచేసినప్పటికి ఎక్కడ కూడా ఓటరు వాటికి లోనుకాలేదన్నారు. ఎన్నికల్లో తనకు మద్దతు ఇచ్చిన ప్రతి కార్యకర్తనాయకుడు, ఓటరుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. ప్రధాని మోది చేతుల్లోనే దేశ రక్షణ జరుగుతుందన్నారు. రాష్ట్రంలో పది సీట్లు బీజేపీ కైవసం చేసుకుంటుందని మరో రెండు గెలుపు ధీశ గా ఉన్నాయన్నారు. మంచిర్యాల నుంచి కుమ్రంభీం జిల్లా మీదుగా మహారాష్ట్ర సరిహద్దు వరకు రూ.2.5 వేలకోట్లతో హైవే రోడ్డు నిర్మాణం చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఇంతే కాకుండా గ్రామాలలో సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్లు ఇతర అభివృద్ధి పనులను గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా చేపట్టడడు జరిగిందన్నారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని రూర్బన్ నిధుల ద్వారా ఎన్నో కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. ఈ సమావేశంలో నియోజవర్గ ఇంచార్జీ కొట్నాక విజయ్ కుమార్, సీనియర్ నాయకుడు అరిగెల నాగేశ్వర్రావు, జిల్లా ఉపాధ్యక్షుడు కాండ్రే విశాల్, ఎంపీపీ మల్లికార్జున్ యాదవ్, నాయకులు ప్రసాద్ గౌడ్, విలాస్ ,సత్యనారాయణ, పెంటయ్య, ప్రహ లాద్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య

గురువారం 23 మే 2024

ప్రతి రైతు నుండి చివరి గింజ వరకు

# ధాన్యం కొనుగోలు చేస్తాం.

- దళారులను ఆశ్రయించి నష్టపోవద్దు

నీటిపారుదల శాఖ కార్యదర్శి, జిల్లా ప్రత్యేక అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్,జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్



**నిర్మల్ ప్రతినిధి ,మే 22, సూర్య మేజర్ న్యూస్**

ప్రతి రైతు నుండి చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తాం. ఆందోళన చెందవద్దు, దళారులను ఆశ్రయించి నష్టపోవద్దు. నీటిపారుదల శాఖ కార్యదర్శి, జిల్లా ప్రత్యేక అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్,జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్.ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని నీటిపారుదల శాఖ కార్యదర్శి, జిల్లా ప్రత్యేక అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్ అధికారులను ఆదేశించారు. బుధవారం సోన్ మండలం న్యూ వెల్మల్ బొప్పారం, నిర్మల్ గ్రామీణ మండలం రత్నపూర్ కాండ్లి లో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ తో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. ధాన్యం తరలించిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. ధాన్యం తరుగు ఏమైనా తీస్తున్నారా అని రైతులను ప్రశ్నించగా, అలాంటిదేమీ లేదని సమాధానం ఇచ్చారు. కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే అధికారులకు తెలియచేయాలని రైతులకు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ, రైతులు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే తూకం జరిపించాలని, సేకరించిన ధాన్యాన్ని వెంటవెంటనే లారీలలో లోడ్ చేయించి రైస్ మిల్లులకు తరలించాలని ఆదేశించారు. కేంద్రాల వద్ద సరిపడా సంఖ్యలో హమాలీలు సేవలందించేలా ఏర్పాట్లు ఉండాలని, రైస్ మిల్లుల వద్ద కూడా ధాన్యం లోడ్ లతో కూడిన లారీలు నిలిచి ఉండకుండా ఎప్పటికప్పుడు ధాన్యం నిల్వలను దిగుమతి చేసుకునేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని సూచించారు. అకాల వర్షాలు కురుస్తున్నందున ధాన్యం తరలింపులో జాప్యానికి తావులేకుండా చూడాలని, కొనుగోలు కేంద్రాలలో సరిపడా టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాలను వలన రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కాకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించాలని, ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తి స్థాయిలో మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని భరోసా కల్పించారు. ప్రతి రైతు నుండి చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తామని, ఆందోళన చెందవద్దని, దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని అన్నారు. వర్షాల వల్ల ధాన్యం తడిచిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా 228 కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 1 లక్ష 2,698 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ఎక్కడ కూడా తరుగు వంటి సమస్యలు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. కేంద్రాలలో రైతులకు అవసరమైన త్రాగునీరు, టెంట్, క్లినింగ్ మిషన్, టార్పాలిన్లు, గన్ని బ్యాగ్స్ వంటి సదుపాయాలు అందుబాటులో ఉంచామని అన్నారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో క్షేత్రస్థాయి సిబ్బంది మొదలుకుని జిల్లా అధికారుల వరకు ప్రతి ఒక్కరూ కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించడం, రోజువారీ పురోగతిని సమావేశంలో చర్చించడం జరుగుతుందని కలెక్టర్ ప్రత్యక అధికారికి వివరించారు.ఈ కార్యక్రమాలలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, జిల్లా సివిల్ సప్లయ్ అధికారిని నందిత, డిఆర్డివో విజయలక్ష్మి, డీ.ఎం శ్రీకళ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, ఏడి మార్కెటింగ్ అశ్వాక్, డిసిఓ నర్సయ్య, తహసీల్దార్ సంతోష్, ఎంపిడిఓ గజానంద్,అధికారులు,సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికులకు పెండింగ్ లో ఉన్న 5 నెలల వేతనాలు తక్షణమే చెల్లించాలి

- సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు ఆధ్వర్యంలో కార్యాలయం ముందు ధర్నా

**రామకృష్ణాపూర్, మే 22, సూర్య మేజర్ న్యూస్.**



మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ సి.హెచ్.పి.లో విధులు నిర్వహిస్తున్న సుమారు 16 మంది కాంట్రాక్ట్ కార్మికులకు తక్షణం వేతనాలు చెల్లించాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు ఆధ్వర్యంలో సిహెచ్ పి లోని ఎస్ ఈ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు డి.బ్రహ్మానందం మాట్లాడుతూ.. రామకృష్ణాపూర్ సిహెచ్ పి లో సేల్ పికింగ్ విధులు నిర్వహిస్తున్నా.16 మంది కాంట్రాక్ట్ కార్మికులకు కాంట్రాక్టర్ గత ఐదు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదు. కాంట్రాక్టర్ బిల్లు పెట్టకుండా వేతనాలు చెల్లించకుండా కాంట్రాక్టు కార్మికులను ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కాంట్రాక్టర్ బిల్లులు పెట్టిన సింగరేణి యాజమాన్యం సరైన టైంలో బిల్లులు చేయడం లేదు. బిల్లులు చేసినప్పటికీ పెట్టిన బిల్లులో తప్పులు దొర్లుతున్నాయి. ఈ తప్పులు దొరలడం వల్ల జిఎం ఆఫీస్ నుంచి రామకృష్ణాపూర్ సిహెచ్ పి కి సిహెచ్ పి నుండి జిఎం ఆఫీస్ కు ఒకటికి రెండు సార్ల బిల్లులు అటు నుండి ఇటు, ఇటు నుండి అటు వెళ్లడంతో తీవ్ర ఆలస్యానికి గురవుతున్నాయి.సెల్ పికింగ్ పనులు చేపిస్తున్న కాంట్రాక్టర్ తక్కువ కోడ్ చేయడం వల్ల లాభాలు ఏమి లేవని నిర్లక్ష్యం వహిస్తున్నారు. సెల్ పికింగ్ టెండర్లను సింగరేణి యాజమాన్యం టెండర్ వేసే పద్ధతి సరిగ్గా లేక ఎవరైతే తక్కువ డబ్బులతో నే పనులు చేయించడానికి ముందుకు వస్తే వాళ్ళకి సింగరేణి యాజమాన్యం సేల్ పికింగ్ టెండరు ఇస్తుంది. చివరికి కాంట్రాక్టులు లాస్ అయి కార్మికులకు వేతనాలు చెల్లించకుండా ఎగ్గొట్టే ప్రమాదం ఉంది.సెల్ పికింగ్ టెండర్ పిలవడంలో సింగరేణి యాజమాన్యం మార్పులు తీసుకురావాలి అదేవిధంగా కాంట్రాక్టర్లు గత ఐదు నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలు తక్షణమే చెల్లించి. సేల్ పికింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు ప్రతినెల 7.వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో మహేశ్వరరావు, గిర్నాల. శ్రీనివాస్, బైరి. మల్లేష్, కార్తీక్,సంగతి సతీష్,ఎస్.కిష్టయ్య, రంజిత్, అప్పారావుతదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ కార్యాలయంలో

## భాగ్య రెడ్డి వర్మ 136 జయంతి వేడుకలు

**నిర్మల్ ,మే 22, సూర్య మేజర్ న్యూస్**

దళితుల అభివృద్ధికి విశేష కృషి చేసిన భాగ్య రెడ్డి వర్మ 136 జయంతి వేడుకలను బుధవారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. భాగ్య రెడ్డి వర్మ చిత్ర పటానికి అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డిఎస్సీ డిఓ రాజేశ్వర్ గౌడ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## నకిలీ జోలికి వెళ్తే కఠిన చర్యలు తప్పవు

- ఏవో మిలింద్ కుమార్



**వాంకిడి, మే 22, సూర్య మేజర్ న్యూస్.**

రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి జాడి మిలింద్ కుమార్ హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో ఫర్టిలైజర్ దుకాణ నిర్వాహకులతో సమావేశం న్విహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ విత్తన డీలర్లు రైతులకు విధిగా బిల్లులు ఇవ్వాలని, నకిలీ విత్తనాలు, ఇతర మందులు అమ్మినట్లు తెలిస్తే లైసెన్సులు రద్దు చేయడం జరుగుతుందని అన్నారు. కొరత సృష్టించడం, అధిక ధరలకు విక్రయిండం వంటి చర్యలకు పాల్పడితే చట్ట పరమైన కేసులు నమోదు చేస్తామన్నారు. ఎప్పటికప్పుడు స్టాక్ వివరాలను వ్యవసాయ కార్యాలయంలో సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు శంకర్. మానస, పరిమళ, వెంకటేష్, డీలర్లు పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం

**వాంకిడి, మే 22,సూర్య మేజర్ న్యూస్,**

భర్తతో గొడవ పడి పుట్టింటికి వెళ్లేందుకు బయలుదేరిన ఓ మహిళ అదృశ్యం అయినట్లు ఎస్సై సాగర్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం వాంకిడి మండలంలోని చీచూపల్లి గ్రామానికి చెందిన గేడం కాంతారావుకు పదేళ్ల క్రితం మహారాష్ట్రలోని రాజురకు చెందిన మేస్రం సీమతో వివాహం జరిగింది. వారికి ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉండగా గత కొన్ని రోజుల నుంచి భార్య భర్తల మధ్య తరుచూ గొడవలు జరుగుతుండేవి. మంగళవారం సైతం వారిద్దరి మధ్య గొడవ జరగడంతో సీమ తన పుట్టింటికి వెళ్లిపోతానని ఇంట్లో నుంచి వెళ్లి పోయింది. అదే రోజు సాయంత్రం కాంతారావు సీమ తల్లి దండ్రులకు ఫోన్ చేసి అడగగా ఆమె పుట్టింటికి వెళ్లలేదని తెలిసింది. బంధువులకు ఫోన్ చేసి ఆరా తీసిన జాడ లభించలేదు. దీంతో కాంతారావు బుధవారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. సీమ ఇంట్లో నుంచి బయటికి వెళ్లేటప్పుడు గులాబి రంగు చీర ధరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తునట్లు ఎస్సై సాగర్ తెలిపారు.

## పాఠశాలలో ప్రవేశం కోసం ప్రచారం

**నిర్మల్,మే 22, సూర్య మేజర్ న్యూస్**

చిట్యాల ప్రభుత్వ పాఠశాలలో ఆరో తరగతి ఇంగ్లిష్ మీడియం ప్రారంభించినట్లు ఉపాధ్యాయులు నరసయ్య, లక్ష్మీ ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ప్రచారం చేశారు.

## షీ టీం ఆధ్వర్యంలో ప్రయాణికులకు అవగాహన

**నిర్మల్ ,మే, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రయాణ ప్రాంగణంలో షీ టీం ఆధ్వర్యంలో బుధవారం ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వాట్సప్, ఇన్స్టాగ్రాం,ఫేస్బుక్ లాంటి సోషల్ మీడియాలో తమ ఫోటోలను అప్లోడ్ చేయవద్దని మహిళలకు సూచించారు. రోడ్లపై ఎవరైనా ఆకతాయిలు వేధిస్తే డయల్ 100,8712659550లకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో షీ టీం సిబ్బంది ఉన్నారు.

## మార్షల్ ఆర్ట్స్ నిర్మల్ వాసి ప్రతిభ

**నిర్మల్ ,మే 22, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ పట్టణంలోని ఈద్గాం కాలనీకి చెందిన అక్షయ్ కుమార్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్ పోటీల్లో బంగారు, వెండి పథకాలను సాధించారు. గోవాలో జరిగిన గోవా ఇంటర్నేషనల్ ఛాంపియన్



షిప్ 2024 పోటీల్లో పుంసే, కుర్గి పోటీల్లో ప్రతిభ కనబరిచాడు.

పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రం పేరు నిలబెట్టిన అక్షయ్ న్ను పట్టణానికి చెందిన పలువురు అభినందించారు.

## అంతర్జాతీయ స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లా విద్యార్థులు

**- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**



**మంచిర్యాల,మే 22, సూర్య మేజర్ న్యూస్ :**

గోవాలో ఈ నెల 19న జరిగిన ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్‌షిప్ - 2024 పోటీలలో జిల్లా కేంద్రంలోని జెన్ శిటో-రియు కరాటే స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో మాస్టర్ పోచంపల్లి వెంకటేష్‌తో కలిసి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గోవాలోని యూనివర్సల్ 369 షోటోకన్ కరాటే ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి పోటీలలో తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించిన మంచిర్యాల జిల్లాకు చెందిన కరాటే విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి బహుమతులు గెల్చుకున్నారని తెలిపారు. కె.నిహారిక, కె.శ్రీనిధి, వి.జోష్మిత, ఎం.ఆనందన బంగారు పతకాలు, ఎం.శ్రీ గౌతమ్, బి..సాయి రోహన్, ఎస్.మనీష్ లు వెండి పథకాలు సాధించారని తెలిపారు.

## నిరుపేదలకు దుస్తుల పంపిణీ చేసిన ఆంజనేయులు

**లోకేశ్వరం,మే 22,సూర్య మేజర్ న్యూస్**

నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండల కేంద్రంలో వివిధ ప్రదేశాలలో నివసిస్తున్న నిరుపేదలకు,అభాగ్యులకు, యాచకులు దాదాపు 20 మందికి మా అమ్మానాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ ఆంజనేయులు బట్టలు పంపిణీ చేయడం జరిగింది. తన ఫౌండేషన్ ద్వారా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న ఆంజనేయులును మండల ప్రజలు అభినందిస్తున్నారు.



## విద్యుత్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తా

**- కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు దుర్గం ప్రశాంత్**

**వాంకిడి, మే 22,సూర్య మేజర్ న్యూస్,**

మండల కేంద్రంలోని ఆరోగ్య ఉప కేంద్రంలో నెలకొని ఉన్న విద్యుత్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు దుర్గం ప్రశాంత్ తెలిపారు. బుధవారం ఆరోగ్య ఉప కేంద్రాన్ని పరిశీలించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యుత్ బిల్లులు చెల్లించకపోవడంతో రెండేళ్లుగా ఉప ఆరోగ్య కేంద్రంలో విద్యుత్ లేదని ఆరోపించారు. ఆసుపత్రికి వచ్చే రోగుల ఇబ్బందులను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు విశ్వ ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారమయ్యేల చర్యలు తీసుకుంటామని అన్నారు.



## లంచం తీసుకుంటూ పట్టుబడ్డ మునిసిపల్ కమిషనర్, బిల్ కలెక్టర్

**భైంసా,మే 22,సూర్య మేజర్ న్యూస్:**

భైంసా పట్టణంలో బుధవారం ఏసీబీ దాడులలో భైంసా మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు,బిల్ కలెక్టర్ విద్యాసాగర్ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు.పురాణ బజారుకు చెందిన రాజేశం ఇల్లుకు అనుమతులు లేవని రూపాయలు 30 వేలు లంచంగా ఇవ్వాలని కోరారు.బాధితుని నుండి లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు ఏసీబీ డిఎస్పి రమణమూర్తి తెలిపారు.అంతేకాకుండా అధికారులు లంచం తీసుకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# బుద్ధుని బోధనలు అనుసరణీయం

**-ఆనందిత ఫౌండేషన్ చైర్మన్ వాడేకర్ లక్ష్మణ్**

**భైంసా,మే 22,సూర్య మేజర్ న్యూస్**



బుద్ధ పూర్ణిమ, దీనిని వెసక్ లేదా బుద్ధ జయంతి అని కూడా పిలుస్తారు,ఇది బౌద్ధ క్యాలెండర్‌లో ముఖ్యమైన పండుగ. ఇది బౌద్ధమత స్థాపకుడు గౌతమ బుద్ధుని జననం, జ్ఞానోదయం మరియు మరణం (మహాపరినిర్వాణం) జ్ఞాపకార్థం. హిందూ మరియు బౌద్ధ చంద్ర క్యాలెండర్ల ప్రకారం వైశాఖ మాసం (ఏప్రిల్-మే) పౌర్ణమి రోజున ఈ పవిత్రమైన రోజును జరుపుకుంటారు.

### గౌతమ బుద్ధుని జీవితం:

గౌతమ బుద్ధుడు,వాస్తవానికి సిద్ధార్థ గౌతమ అని పేరు పెట్టారు,563 బిసిలో లుంబినీలో (ప్రస్తుత నేపాల్‌లో) జన్మించాడు. రాజకుటుంబంలో జన్మించిన సిద్ధార్థ రాజభవనం వెలుపల తన పర్యటనల సమయంలో మానవ బాధల యొక్క కఠినమైన వాస్తవాలను బహిర్గతం చేసే వరకు ఆశ్రయం మరియు విలాసవంతమైన జీవితాన్ని గడిపాడు. వృద్ధాప్యం, అనారోగ్యం, మరణంతో కూడిన ఈ ఎన్‌కౌంటర్లు జీవితాన్ని లోతుగా అర్థం చేసుకోవడానికి అతన్ని ప్రేరేపించాయి. 29సంవత్సరాల వయస్సులో, సిద్ధార్థ తన రాజ వారసత్వాన్ని త్యజించాడు,ఆధ్యాత్మిక జ్ఞానోదయం కోసం అన్వేషణను ప్రారంభించాడు. కఠినమైన సన్యాసి అభ్యాసాలు మరియు ధ్యానం తర్వాత,అతను 35 సంవత్సరాల వయస్సులో భారతదేశంలోని బోధ్ గయలోని బోధి వృక్షం క్రింద జ్ఞానోదయం పొందాడు.అప్పటి నుండి ఆయన "జ్ఞానోదయం పొందినవాడు"అని అర్థం అయిన బుద్ధునిగా పిలువబడ్డాడు.అతను తన 80 సంవత్సరాల వయస్సులో భారతదేశంలోని ఖుషీనగర్‌లో మరణించే వరకు ధర్మ సూత్రాలను, జ్ఞానమార్గాన్ని బోధిస్తూ తన జీవితాంతం గడిపాడు.

### బుద్ధ పూర్ణిమ యొక్క ప్రాముఖ్యత:

ప్రపంచవ్యాప్తంగా ఉన్న బౌద్ధులకు బుద్ధ పూర్ణిమకు అపారమైన ఆధ్యాత్మిక ప్రాముఖ్యత ఉంది. బుద్ధుని బోధనలు మరియు ఆధునిక ప్రపంచంలో వాటి ఔచిత్యాన్ని ప్రతిబింబించే రోజు.ఈ పండుగ ప్రార్థన, ధ్యానం మరియు బౌద్ధ గ్రంధాల పఠనంతో సహా వివిధ మతపరమైన కార్యకలాపాలతో గుర్తించబడుతుంది.ఈ రోజున, భక్తులు తరచుగా దేవాలయాలు మరియు మఠాలను సందర్శించి బుద్ధునికి నివాళులర్పిస్తారు. వారు దయ మరియు దాతృత్వంపై బుద్ధుని ఉద్ఘాటనను ప్రతిబింబించే పేదలకు దానం చేయడం వంటి దాతృత్వ చర్యలలో పాల్గొంటారు. ఆచారాలలో బుద్ధుని విగ్రహానికి స్నానం చేయడం, శుద్ధి మరియు పునరుద్ధరణకు ప్రతీక.

### ప్రపంచ వ్యాప్తంగా వేడుకలు:

బుద్ధ పూర్ణిమ యొక్క ప్రధాన సారాంశం అలాగే ఉన్నప్పటికీ, వేడుకలు వివిధ దేశాలు మరియు సంస్కృతులలో మారుతూ ఉంటాయి

### బుద్ధుని బోధనలు:

బుద్ధుని బోధనలు, నాలుగు గొప్ప సత్యాలు మరియు ఎనిమిదవ మార్గాన్ని కలిగి ఉంటాయి, బౌద్ధమతం యొక్క పునాదిని ఏర్పరుస్తుంది:

### నాలుగు గొప్ప సత్యాలు:

జీవితం బాధ (దుక్కా),బాధకు కారణం కోరిక (తన్హా),బాధల విరమణ సాధ్యమే (మోక్షం),బాధల విరమణకు ఒక మార్గం ఉంది (ఎయిట్‌ఫోల్డ్ పాత్).బుద్ధ పూర్ణిమ అనేది కేవలం చారిత్రిక సంఘటనల వేడుక కాదు, గౌతమ బుద్ధుడు ప్రసాదించిన కాలాతీతమైన జ్ఞానాన్ని గుర్తు చేస్తుంది. బౌద్ధులు జ్ఞానోదయ మార్గం పట్ల తమ నిబద్ధతను పునరుద్ఘాటించడానికి మరియు కరుణ, బుద్ధిపూర్వకత మరియు దాతృత్వాన్ని ఆచరించడానికి ఇది ఒక రోజు. ఈ రోజును పాటించడం ద్వారా, బుద్ధుని బోధనలు లక్షలాది మందికి శాంతి మరియు ఆధ్యాత్మిక సాఫల్యతతో కూడిన జీవితాన్ని ప్రేరేపిస్తూనే ఉన్నాయి.

## నమోదు అయిన ప్రతి కేసులో సాక్ష్యాలను సేకరించి పారదర్శకంగా విచారణ చేపట్టాలి

**ఆసిఫాబాద్ ప్రతినిధి 22 మే సూర్య మేజర్ న్యూస్**

నకిలీ విత్తనాలను విక్రయించినా యజమానులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు ఆయా పోలీస్ స్టేషన్‌లలో నమోదు అయిన ప్రతి కేసుల్లో సాక్ష్యాలను సేకరించి పకడ్బందీ గా విచారణ చేపట్టాలని జిల్లా ఎస్పీ సురేష్ కుమార్, పోలీస్ అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా పోలీస్ అధికారులతో సర్కిల్ వారి గా జిల్లా ఎస్పీ నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ నేర సమీక్ష లో ఆయా పోలీస్ స్టేషన్‌లలో నమోదు అయిన కేసులలో అరెస్ట్ పెండింగ్ కు గల కారణాలను తెలుసుకొని, అవసరమైన చర్యలు చేపట్టి అరెస్టు చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు. నమోదు అయిన కేసులలో కొన్ని కేసులు ఇంకా యుఐలో ఉండటానికి గల కారణాలను పరిశీలించారు. యుఐ కేసులకు అవసరమైన డిఎన్ఏ,ఎఫ్ఎస్ఎల్, మెడికల్ రిపోర్ట్స్‌ను పెండింగ్ ఉంచకుండా వెంటనే తీపించుకొని కోర్టు లో చార్జీ షీట్ వేయాలని సూచించారు. కేసులలో విచారణలో అవసరమైన క్లూస్‌ను, ప్రతి సాక్ష్యాన్ని సేకరించాలని ఆదేశించారు. మిస్సింగ్, ప్రాపర్టీ ,రోడ్డు ప్రమాదాల కేసుల ఫైల్స్ ను పరిశీలించి చేపట్టాల్సిన చర్యలపై పలు ఆదేశాలు జారీ చేశారు. పోలీస్ స్టేషన్‌ల వారిగా ప్రతి కేసు ఫైల్‌ను పరిశీలించి వాటికి అవసరమైన క్లూస్ ను సేకరించుట, రిపోర్ట్ లు పెండింగ్ లేకుండా తెచ్చుకొనుట గురించి, స్టేషన్ రికార్డ్స్ అప్డేట్ చేయుట గురించి తగు సూచనలు చేశారు.నేర నియంత్రణకు, నేర చేదనకు ఎంతగానో ఉపయోగ పడే సిసిటివి కెమెరాలను నేను సైతం,కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా వాటి ప్రాముఖ్యతను తెలియజేసి గ్రామాలలో, పట్టణ కాలనీలలో ప్రజలతో అవగాహనా కార్యక్రమాలు చేపట్టి వాటినీ ఏర్పాటు చేసుకునే విదంగా ప్రజలను ప్రోత్సహించాలని అన్నారు. అలాగే బాల్య వివాహాలు, సైబర్ నేరాలు , డ్రగ్స్ మరియు ఎలోప్మెంట్ కేసులపై కమ్యూనిటీ ప్రోగ్రామ్ లు నిర్వహించి ప్రజలను చైతన్యం చేయలని అన్నారు. సైబర్ నేరాలకు సంబంధించి ఫ్రిజ్ అయిన ఖాతాలలో ఉన్న నగదును పుట్ ఆన్ హోల్డ్‌లో ఉంచి కోర్టు అనుమతీ ద్వారా భాదితులకు అందజేయలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును ఆన్లైన్‌లో ఎంట్రీ చేయలని, రోజు వారిగా సిబ్బంది విధులను రికార్డ్ చేసే జనరల్ డైరీను అప్డేట్ చేసుకోవాలని సూచించారు.

### నకిలీ విత్తనాలను విక్రయించే వారి పైన కఠిన చర్యలు

వానకాలం సాగు చేసేందుకు రైతులు సన్నద్ధమవుతున్న సమయంలో నకిలీ విత్తనాలను విక్రయించేందుకు కొందరు ప్రయత్నాలు చేయడం జరుగుతుందని, నకిలీ విత్తనాలను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా అధికారులు అప్రమత్తతో సమాచారాన్ని సేకరించి నకిలీ విత్తనాల విక్రయాలు చేపట్టే వారిపై కఠినంగా వ్యవహరించాలని ,నకిలీ విత్తనాలను సరఫరా చేసే వారిని గుర్తించి, వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి సమాచారం సేకరించి, వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా నకిలీ విత్తనాలు ఇతర ప్రాంతాల నుండి జిల్లాకు రవాణా కాకుండా సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి, అక్రమ రవాణాను జరిగే ప్రాంతాలు,మార్గాలను గుర్తించి ఆకస్మిక తనిఖీలు చేయడం,మొబైల్ చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలని తెలియజేశారు.

### ఎన్నికల విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసా పత్రాలు అందజేత

పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడంలో జిల్లా పోలీస్ యంత్రాంగం నిరంతర కృషి చేసినట్లు జిల్లా ఎస్పీ తెలియజేశారు. ఎన్నికల నేపథ్యంలో నిర్వహించినటువంటి ప్రత్యేక నార్కోటిక్ డ్రైవ్ చెక్ పోస్ట్ విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంస పత్రాలు అందజేశారు. చెక్ పోస్ట్ విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారి వివరాలు వాంగిడి సిఐ శ్రీనివాస్ సిర్పూర్ టి ఎస్ ఐ డి రమేష్ కార్పర్ రూరల్ సిఐ రాంబాబు నార్కోటిక్స్ స్పెషల్ డ్రైవ్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారీ వివరాలు శంకరయ్య సిఐ కాగజ్ నగర్ టౌన్‌విజయ్ ఎస్సై కెరిమెరీఈ సమావేశంలో ఆసిఫాబాద్ డి.ఎస్పీ సదయ్య, కాగజ్నగర్ డిఎస్పి కరుణాకర్, జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ల సీఐ లు, ఎస్సై లు , ఆర్ ఐ లు, డిసి ఆర్బి, ఐటీ, విభాగాల ఎస్సై లు,డిపిఒ సిబ్బంది ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.